క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



లింగంపర్తిలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న వరుపుల సుబ్బారావు

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తిలో పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఇంటి వద్ద ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ భజంతుల మణి, నాగేశ్వరరావుతో పాటు పలువురు పార్టీలో చేరారు. వీరికి వరుపుల సుబ్బారావు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ నేతలు పైల సుభాష్‌చంద్రబోస్, శిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, దిలబర్ హుస్సేన్, సామంతుల సూర్యకుమార్, మలకల వేణు, శిడగం కన్నారావు, పైల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చలమలశెట్టి హిమబిందు

ఏలేశ్వరం: మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యమని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ సతీమణి హిమబిందు అన్నారు. ఏలేశ్వరం పట్టణంలోని 17వ వార్డులో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సిరిపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోడలు వరుపుల వీణ ఎన్నికల ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

గోకవరం: ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ సూచించారు. స్థానిక ఎస్వీఆర్ ఫంక్షన్ హాలులో పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి జగ్గంపేటలో పార్టీ హ్యాట్రిక్ విజయానికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, నాయకులు సుంకర వీరబాబు, సమ్మెటి మోహన్, నరాలశెట్టి నర్సయ్య, దాసరి సీతబాబు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ప్రత్తిపాడు: సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ ఆఫీసర్లు (పీఓలు), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు (ఏపీఓలు) అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఓ, ఏపీఓలకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు వినియోగంలో ఈవీఎం, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ల అనుసంధానం, పీఓ డైరీ రాయడం, 17ఎ, 17 సి ఫారాలు, మాక్ పోలింగ్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి తహసీల్దార్లు ఎస్.నరసింహారావు, వై.రంగారావు, సీహెచ్ విద్యాపతి, ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె.శివప్రసాద్ పాల్గొన్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ప్రత్తిపాడు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఓటుహక్కు ఉన్న పోలింగ్ సిబ్బంది ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 4వ తేదీన పోలింగ్ ఆఫీసర్లు (పీఓ), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు (ఏపీఓ), 5, 6 తేదీల్లో అదర్ పోలింగ్ ఆఫీసర్లు (ఓపీఓ) సద్వినియోగం చేసుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, అంగవైకల్యం కలిగి ఓటర్లుగా నమోదు కాబడిన వారు, పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, పోలీసులు ఈ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విజిలెన్స్ దాడులు

శంఖవరం: కత్తిపూడిలోని పలు దుకాణాల్లో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 22 డొమెస్టిక్ (గృహ) గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీఎస్పీ ముత్యాలనాయుడు మాట్లాడుతూ గృహ సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విజిలెన్స్ అధికారి జగన్నాథరెడ్డి, లక్ష్మీనారాయణ, సీఎస్‌డీటీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

చంద్రబాబుది బూటకపు మేనిఫెస్టో

- మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా
- వేమవరం, అద్దరిపేట పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం



వేమవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా



పార్టీలో చేరిన వారితో మంత్రి రాజా

తొండంగి: నెరవేర్చని బూటకపు మేనిఫెస్టోతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని వేమవరం, అద్దరిపేట పంచాయతీల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఎన్నికల ముందు మాత్రమే ప్రజా సంక్షేమం గుర్తుకు వస్తుందన్నారు. 2014లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేసిన సంగతి ప్రజలు మరిచిపోలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొన్నింటికి పరిధి పెంచి ఇటీవల కొత్త మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. ఆచరణాత్మకమైన విధంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ఉందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎనికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వేమవరం కాలనీ, పాత ఊరు, యాదాలవారి ఊరు, అద్దరిపేట గ్రామాల మీదుగా ఎన్నికల ప్రచారం సాగింది.

వైఎస్సార్ సీపీలో 300 మంది చేరిక

జగన్ పాలన, మంత్రి దాడిశెట్టి రాజా నాయకత్వానికి ఆకర్షితులైన 300 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి రాజా సమక్షంలో వేమవరానికి చెందిన నేమాల దండుబాబు, గంపల సత్తిబాబు, నేమాల చిన్న, కుమ్మరి సత్యనారాయణ, యనమల వీరబాబుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి రాజా కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యనమల పంపా ప్రవీణ్, పార్టీ మండల కన్వీనర్ బద్ది సూకరాజు, ఏలేరు రిజర్వాయర్ చైర్మన్ తోలాడ శైలా పార్వతి, వేమవరం సర్పంచ్ మారేటి కృష్ణ, అద్దరిపేట సర్పంచ్ కోడ వర్మ తదితరులు పాల్గొన్నారు.

తుని: వైఎస్సార్ సీపీలో చేరికలు కొనసాగుతున్నాయి. తొండంగి మండల వైఎస్సార్ సీపీ నాయకుడు బద్ది సూకరాజు ఆధ్వర్యంలో గడ్డిపేట గ్రామానికి చెందిన కొయ్యా సూరిబాబు, కొయ్యా గంగరాజు, తాతబ్బాయి, అంబుజపు వీరప్రసాద్, బద్ది కృష్ణ, కొయ్యావరహాలు తదితరులు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

జగన్ గెలిస్తేనే పథకాల కొనసాగింపు

తుని రూరల్: రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబునాయుడు మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్ అన్నారు. మండలంలోని ఎస్.అన్నవరం శివారు కొత్త సూరవరంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. తొలుత గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వంగలపూడి శ్రీనివాసరావు, నాయకులు వేముల శివనారాయణ, కుసనం దొరబాబు, వంగలపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకూ మేలు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు రాంజీ
- కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం



కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట రాంజీ

గోకవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకూ మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి ఓట్లు అభ్యర్థించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, పార్టీ మేనిఫెస్టోని ఆయన ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రి తోట నరసింహాన్ని ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ను ఎంపీగా అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, నాయకులు సుంకర వీరబాబు, అక్షింతల రాజా, తోలేటి రాంప్రసాద్, నరాలశెట్టి నర్సయ్య పాల్గొన్నారు.

శత్రువులంతా ఏకమైనా మాదే విజయం

- వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చలమలశెట్టి సునీల్, వరుపుల సుబ్బారావు
- కత్తిపూడిలో ఎమ్మెల్సీ అనంతబాబుతో కలసి ఎన్నికల ప్రచారం



కత్తిపూడిలో ర్యాలీ చేస్తున్న చలమలశెట్టి సునీల్, వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంతబాబు

శంఖవరం: ఎన్నికల్లో శత్రువులంతా ఏకమైనా విజయం వైఎస్సార్ సీపీదే అని ఆ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని కత్తిపూడిలో ఎమ్మెల్సీ అనంతబాబుతో కలిసి శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కత్తిపూడి పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. చలమలశెట్టి సునీల్, వరుపుల సుబ్బారావు, అనంతబాబును గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రాగానే కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. భారీ ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి కాకినాడ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. మళ్లీ



రాచపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల ఊర్మిళాదేవి

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, వైఎస్సార్ సీపీ నేత యనమల కృష్ణుడు, ఈగల అప్పారావు, శెట్టిబత్తుల కుమార్‌రాజా, నరాల శ్రీను, గౌతు నాగు, గాబు గంగ, గాబుకృష్ణ, అడపా సోమేష్, గౌతు లచ్చబాబు, ఆకుల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే స్వర్ణయుగం

ప్రత్తిపాడు: జగనన్నతోనే స్వర్ణయుగం సాధ్యమని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని పెదశంకర్లపూడిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట అన్నవరం ట్రస్ట్‌బోర్డు మెంబర్ దశే చిట్టిబాబు, సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా కొండలరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దశే తమ్మారావు (నల్లబాబు), కుండల సాయికుమార్ యాదవ్, లొండ బాబు, దేవర రమేష్, బొల్లు వెంకటేశ్వరరావు (నానీ), దేవర లక్ష్మణ్ పాల్గొన్నారు.



పెదశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు

మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యం

ప్రత్తిపాడు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోడలు ఊర్మిళాదేవి అన్నారు. మండలంలోని రాచపల్లిలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావును, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు ఏలేశ్వరం గ్రామ కాపురస్తులు పూరా నాగ వెంకట సాయి పద్మావతి, D/o. వెంకట రమణ గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు రాలాకు సంతకములు చేసిన చెక్కులున్న, సంతకములు చేసిన ఖాళీ ప్రింటెడ్ ప్రామిసరీ నోట్లు, ఆమె మాజీ భర్త అయిన నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్, S/o. సత్యనారాయణ వద్ద ఉండిపోగా, సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ సదరు ప్రామిసరీ నోట్లలో ఒక ప్రామిసరీ నోటును, ఖాళీ చెక్కులలో ఒక చెక్కును దుర్వినియోగపరచి తన స్నేహితుడు కసిరెడ్డి రాజబాబు ద్వారా ప్రత్తిపాడు మేజి స్ట్రేట్ వారి కోర్టులో S.T.C. 864/2023 నెంబరు గల చెక్కు బౌన్స్ కేసును దాఖలు చేయించగా మా క్లయింటు కాకినాడ జిల్లా, పోలీసు సూపరింటెండెంటు వారికి ది.08-01-2024వ సం.రం తేదీన సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ పై స్పందన గ్రీవెన్స్ సెల్లో ఒక అర్జీని దాఖలు చేయగా కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వారు సదరు అర్జీని ఏలేశ్వరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ వారికి ఎండార్స్ చేయగా, దానిపై ఏలేశ్వరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ వారు మా క్లయింటు యొక్క స్టేట్‌మెంట్‌ను సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ స్టేట్‌మెంట్‌ను నమోదు చేసి సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్‌ను తప్పుడు పనులు చేయవద్దని మందలించినారు. అంతకు పూర్వమే మా క్లయింటు సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ యొక్క దుర్బుద్ధిని గ్రహించి మా క్లయింటు తన బ్యాంకు ఖాతాలను కూడా క్లోజ్ చేసియున్నారు. కాగా ఈమధ్య కాలంలో నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ మా క్లయింటును మరింత మానసికంగా హింసించాలనే దుర్బుద్ధిలో తన వద్ద ఉన్న పైన పేర్కొన్న ఖాళీ చెక్కులను, ఖాళీ ప్రామిసరీ నోట్లను ఉపయోగించి తనపేరుతో గాని, అతని స్నేహితుల పేరుతో గాని మా క్లయింటుపై మరికొన్ని చెక్కు బౌన్స్ కేసులు వేస్తానని ఏలేశ్వరం గ్రామంలో చెప్పుచున్నట్లుగా మా క్లయింటుకు రూఢీగా తెలిసినది. సదరు నేతి వెంకట పోలారావు అనే వెంకటేష్ మాయమాటలు విని ఎవరైనా మా క్లయింటుపై తప్పుడు కేసులు దాఖలు చేసినయెడల ఆట్టి వారిపై మా క్లయింటు జరిపించు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

పెద్దాపురం — సిహెచ్.కనక దుర్గారావు, సిహెచ్.చంద్రశేఖర్
తేది.30-04-2024 — అడ్వకేట్స్, డోర్ నెం. 16-10-16, మేదరవీధి, పెద్దాపురం-533437. సెల్ : 80192 28422

రాష్ట్రాభివృద్ధికి జగన్‌ను మళ్లీ గెలిపించండి



గండేపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట నరసింహం

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

గండేపల్లి: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం పిలుపునిచ్చారు. మండలంలోని మల్లేపల్లి, సుబ్బయ్యమ్మపేట, ఉప్పలపాడు, బొర్రంపాలెం, తాళ్లూరు, జెడ్.రాగంపేట, నీలాద్రిరావుపేట తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పాలన కొనసాగితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, జగ్గంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బిత్రా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని నేతకు అండగా నిలవండి

తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి



జగ్గంపేట ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట ప్రసూన, తోట శ్రీనిధి

జగ్గంపేట: మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిన మాట తప్పని నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమార్తె తోట ప్రసూన, కోడలు శ్రీనిధి అన్నారు. జగ్గంపేటలో శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఒమ్మి బింధుమాధవి స్వగృహం నుంచి ప్రారంభమైన ప్రచారం గ్రామంలోని పలు వీధుల్లో సాగింది. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు గఫూర్, వైఎస్సార్ సీపీ నేతలు కాపారపు ప్రసాద్, రామకుర్తి జగాల్, కరుటూరి వీర్రాజు, కె.పైడియ్య, చిట్టిమాని సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

తోట నరసింహం ఆరోగ్యంపై తప్పుడు ఆరోపణలు తగవు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గోకవరం: వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం ఆరోగ్యంపై టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం తగదని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గోకవరం ఎస్వీఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. తమ అభ్యర్థి తోట నరసింహం నడవలేని స్థితిలో ఉన్నారని టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. తోట నరసింహం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తమ నాయకుడు తోట నరసింహం కచ్చితంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, నాయకులు సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి, సుంకర వెంకటరమణ, అక్షింతల రాజా, తుమ్మల చిన్నబ్బు పాల్గొన్నారు.0

FORMAT C-1

(For Candidate to publish in News Papers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Other Vs Union of India & Anr.)

Name and address of Candidate : **Dadisetti Ramalingeswara Rao,**
S.Annavaram Village,
Tuni Mandal, Kakinada District

Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party** (YSRCP)

(Independent candidates should write "Independent" here)

* Name of Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of Constituency : 35 - Tuni

I **Dadisetty Rama Lingeswara Rao** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section (s) of Acts concerned and breif description of offence (s)
1	Hon'ble Principal Junior Civil Judge Cum Judicial First Class Magistrate, TUNI	Fir No. 288 /2019 15-10-2019	Pending (Charge Sheet was filed and yet to be numbered) In the said Charge Sheet, My name not shown and no charges were framed against me.	Section 302 r/w 34 IPC A Case of Murder of a Journalist who was murdered by some others with personal grudges.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & dates (s) of order (s)	Description of offences (s) & punishment imposed		Maximum Punishment imposed
Nil	Nil	Nil	Nil	Nil

Sd/- **DADISETTI RAMALINGESWARA RAO**
35- Tuni Assembly Constituency
Andhra Pradesh